
# వెండిగొలుసు

చిత్రజల్లు






చల్లటిగాలి వింజామరలా వీస్తుంటే ఆదమరచి మేడమీద నిద్రపోతున్న నేను, రహీం పిలుపుతో ఉలిక్కిపడి లేచాను. దూరంగా మసీదులో రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్నవారి కోసం పిలుపు వినిపిస్తోంది. వారిలో దైవభక్తికి, సమైక్యతాభావానికి, మనస్సులోనే అభినందించాను. ఇద్దరం క్రిందికి దిగి బయలుదేరాము. రహీం రాజుని కూడా తీసుకువెళదాం అన్నాడు. రాజు ఇంటికి వెళ్ళి చూస్తే రాజు మంచం మీద లేడు "మనకంటే ముందే వెళ్ళాడేమో" అన్నాడు రహీం. "వాడి మొహం మనం ప్రతిరోజు ఇలా తెల్లవారుఝామునే వచ్చి నిద్ర పాడుచేస్తున్నామని, మకాం మార్చి ఉంటాడు, ఎక్కడ ఉంటాడో నాకు తెలుసు రా యిలా" అని పెరట్లో అరుగుమీద ముసుగు తన్ని నిద్రపోతున్న రాజు నెత్తిన చెంబుడు నీళ్ళు పోసి నిద్రలేపాను. రాజు ఘొల్లుమని లేచి "వచ్చారా! యమభటులు, పదండి" అని బయలుదేరాడు.

మేము ముగ్గురం ప్రాణ స్నేహితులం. రాజుకి బద్ధకం జాస్తి. రహీంవాళ్ళు మా ప్రక్క వాటాలో అద్దెకు ఉంటున్నారు. రహీం నాన్నగారు లారీ డ్రైవరు, అతనికి ఇద్దరు చెల్లెళ్ళు రజియా, ముంతాజ్, మేము వాళ్ళు ఎంతో ఆప్యాయంగా ఉంటాం. రహీం, రాజు నేను ఒకే కాలేజీలో చదువుతున్నాము. ఎగ్జామ్స్ జరుగుతువుండడం వల్ల నేను, రహీం మేడ మీద కంటి మీద కునుకు లేకుండా చదువుతూ ఉన్నాం. రజియా రహీంకి టీ ఇస్తూ

నాకు ఒక గ్లాసు ఇచ్చింది. టీ చాలా బాగుంది. రజియా చాలా అందంగా ఉంటుంది. రోజు మొత్తంలో రెండు సార్లు కంటే ఎక్కువ బయటకు కనిపించదు. అయిదు పూటలూ ఖురాన్ చదివి నమాజు చేస్తుంది. ఆమె ఉర్దూ తప్ప మరేం చదవలేదు. ఒకరోజు రాత్రి ఎగ్జామ్‌కోసం ప్రిపేర్ అవుతూ ఉన్నాను. రహీం గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. అర్థరాత్రి వేళలో మల్లెల సువాసన ఒక్కసారిగా గుప్పుమంది. తల ఎత్తి చూస్తే రజియా టీ గ్లాసుతో ప్రత్యక్షమయింది. టీ ఇచ్చి వెళ్తూ ఏదో కాగితం నా చేతిలో పెట్టి వెళ్ళింది. యవ్వనం తొలిపుంతలు త్రొక్కుతున్న నాలో ఆమె చేతి స్పర్శ వింత అనుభూతి కలిగించింది. టీ త్రాగి కాగితం మడతలు విప్పి చూశాను. ఉర్దూ భాషలో చక్కగా వ్రాసుంది. నాకు ఆ భాష రాదు. పిచ్చివాడిలా అటూ ఇటూ త్రిప్పి చూశాను. ఏమీ అర్థం కాలేదు.

నాయనమ్మతో ఏదో మాట్లాడుతున్న రజియా, కాలేజీకి వెళ్తున్న నన్ను చూసి చిరునవ్వు నవ్వింది. అందమైన ఆమె కళ్ళల్లో ఏవో క్రొత్త వెలుగులు వింతగా కనిపించాయి. నా గుండెందుకో వేగంగా కొట్టుకోసాగింది. "ఒరేయ్! పేపర్లో నేవీ సెలక్షన్స్ పడ్డాయి" అన్నాడు రాజు.


"ఎప్పుడురా" అన్నాను ఆత్రంగా. "సండే రిక్రూట్‌మెంట్ ఆఫీసుకు వెళ్ళాలి" అన్నాడు రాజు సంతోషంగా. "ట్రైనింగ్‌లో నిద్రపోతువున్నావనుకో, పనిష్మెంట్ చాలా తీవ్రంగా ఉంటుంది. బికేర్" నాకు నవ్వాగలేదు. రాజు బుంగమూతి పెట్టాడు. మనసులో రజియా ఇచ్చిన కాగితం ఏమిటని ఆలోచించాను. నా స్నేహితుల్లో ఉర్దూ చదివే వాళ్ళు ఎవరున్నారా? అని దీర్ఘంగా ఆలోచిస్తే టైలర్ మస్తాన్ మదిలో మెదిలాడు. ఎగ్జామ్ వ్రాసి సరాసరి టైలరింగ్ షాపుకి వెళ్ళాను.

మస్తాన్‌ని కాఫీకి పిలిచాను. చేస్తున్న పని ఆపి "అరే ఛోటూ దుకాన్ సంభాల్‌నా" అని చెప్పి హోటల్‌కి వచ్చాడు. మనసంతా ఏవో ఆలోచనల్తో గజిబిజిగా ఉంది. కాఫీ త్రాగుతూ "మస్తాన్ భాయ్! నీకు ఉర్దూ చదవడం వచ్చా" అన్నాను. మస్తాన్ నవ్వి "అరె రవీ భాయ్ చేపకు ఈత వచ్చా అన్నట్టుగా ఉంది నీ ప్రశ్న. ఉర్దూ చదవలేని ముస్లిం జిందగీ, బేకార్ హైభయ్యా! చెప్పు నేర్చుకుంటావా?" అన్నాడు. "అబ్బే! అదేం లేదు. ఈ పేపర్‌లో ఏముందో చదివి నాకు తెలుగులో తర్జుమా చేసి చెప్పాలి" అని అతనికిచ్చాను.

చదువుతున్న అతని ముఖంలో రంగులు మారుతున్నాయి.

"మస్తాన్ భాయ్! నాకు తెలుగులో చదివి చెప్పు" అన్నాను ఉండబట్టలేక. "ఠీక్ హై!" అని చెప్పడం మొదలుపెట్టాడు.

ప్రియమైన రవికి "ఆ మాట వినగానే ఎవరో నావీపు మీద చరిచినట్లుంది. ఎన్నో రోజులుగా నీతో ఒంటరిగా మాట్లాడాలని ప్రయత్నం చేశాను. కానీ



**కావేరి**

*కావేరిని చూస్తుంటే పాత సినిమా హీరోయిన్ లాగా అచ్చు తెలుగింటి ఆడపడుచులాగా వుంది కదూ?*

*'శేషు' చిత్రంలో నటిస్తున్న 'కావేరి' ఎంపికలోనే జీవిత బాగా స్కోర్ చేసింది. రాజశేఖర్ కూడా ఈ చిత్రంలో చాలా హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడు. 'శేషు' చిత్రం తరువాత వరుస ఆఫర్లు వస్తాయంటే ఆశ్చర్యపోనఖ్ఖర్లేదు. (ఈ కావేరి ఎటు ప్రవహిస్తుందో!)*

వీలుపడలేదు. నాకు ఈ భాష తప్ప, వేరే భాషలో వ్రాయడం తెలియదు. నీకు నమ్మకమైన వారితో ఇది చదివించు. నిన్ను చూసినప్పటినుండి నాకు సరిగ్గా నిద్ర పట్టడంలేదు. ఆకలి వేయడంలేదు. ఖురాన్ చదువుతున్నా నీవే మనసులో మెదుల్తూ ఉన్నావు. ఏదో తెలియని తీయని బాధ. నువు కాలేజీ నుండి వచ్చేవరకు ఆరాటంగా ఆతృతగా ఉంటుంది. రాత్రిపూట నీవు నిద్రపోయేవరకు నేను మేలుకొని ఉంటాను. బహుశా ఇదే ప్రేమ అనుకుంటాను. నీ మనసు తెలుసుకోకుండా ఇలా వ్రాస్తున్నందుకు క్షమిస్తావా? ఒక్క మాటలో చెప్పాలంటే, నువ్వే నా ప్రాణం, నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను, నేనంటే నీకు ఇష్టమేనా? దీనికి సమాధానంగా ఒక్కసారి నా కళ్ళల్లోకి చూసి నవ్వితే చాలు. నీ ప్రేమభిక్షకోసం ప్రార్థిస్తున్న పిచ్చిదానను" అది విన్న నా మనసు ఏవో లోకాల్లో విహరించింది. ఇది కలా? నిజమా? అని అచేతనుడ్ని అయ్యాను. "ఏవిటి రవీ భయ్యా ఎక్కడో ఆలోచిస్తున్నావ్" అన్న మస్తాన్ పిలుపుతో ఈ లోకానికి వచ్చాను. "ఏం లేదు మస్తాన్ భాయ్! రవి భయ్యా! ఈ అమ్మాయి నీకోసం ప్రాణత్యాగం చెయ్యడానికైనా సిద్ధపడేలా ఉంది. ఇంతకీ ఎవరు? ఎక్కడ అమ్మాయ్! కనీసం పేరుకూడా వ్రాయలేదు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు, సమయం వచ్చినప్పుడు తప్పకుండా చెబుతానని లెటర్ తీసుకుని ఇంటికి బయలుదేరాను. పాలరాతి బొమ్మలాంటి రజియా తనను ఇంతగా ప్రేమిస్తుందని కలలో కూడ ఊహించలేదు. కానీ వాళ్ళు ముస్లింలు, మేము హిందువులం అయినా ప్రేమకు కులమతాలు లేవు కదా! ఆనాటి నుండి రజియాను మనస్ఫూర్తిగా ప్రేమించడం మొదలుపెట్టాను. సినిమాల్లో చూసి పుస్తకాల్లో చదివిన ప్రేమ, ఇలా స్వయంగా అనుభవించడం ఒక థ్రిల్లింగ్‌గా ఉంది.

ఆరోజు శనివారం. మా ఇంట్లో నాయనమ్మ, నేను ప్రక్క ఇంటిలో రజియా తప్ప ఎవ్వరూ లేరు. నాయనమ్మ గుడికి ఎవరో స్వామివారు వచ్చి ఉపన్యాసం చెబుతారంటే విని వెళ్ళడానికి రెడీ అవుతూవుంది. నేను వరండాలో సోఫామీద పడుకుని చదువుకుంటున్నాను. రజియా నాయనమ్మను నానీ అని పిలుస్తుంది. కొన్ని క్షణాల తరువాత "నానీ! ఇదిగో తీసుకో" అంటూ ఓరకంట నన్ను చూస్తూ వచ్చింది. "ఏవిటమ్మా అది" తల దువ్వుకొంటూ వచ్చింది నాయనమ్మ "సేమ్యా నానీ" "అంటే తియ్యగా ఉంటుంది - గదూ, నా వల్లకాదమ్మా! నా వంట్లో బోలెడంత షుగర్ ఉందని డాక్టర్ చెప్పాడు. అడుగో అక్కడ రవి ఉన్నాడు వాడికివ్వు తీపి అంటే ప్రాణం పెడతాడు" అన్నది నాటకీయంగా. రజియా సిగ్గు తెరలుమాటున తొంగి చూస్తూ వచ్చి గ్లాసు నాకు ఇవ్వబోయింది. "నాకిప్పుడు వద్దే నాయనమ్మా!" అన్నాను. "ఒరే మొద్దూ! ఆ అమ్మాయి ఎంతో ఇదిగా తీసుకొస్తే వద్దంటావేరా తీసుకో" అంది నాయనమ్మ దబాయింపుగా. నవ్వుతూ రజియా చెయ్యి గట్టిగా నొక్కి గ్లాసు తీసుకుని మెల్లగా "ఇందులో అది కలిపావా" అన్నాను. అందమైన కళ్ళు అటూ ఇటూ త్రిప్పి "పంచదారా? అందులోనే ఉందీ" నవ్వింది. "అది కాదు నీ ప్రేమ" అన్నాను. సిగ్గుతో మెలికలు తిరుగుతూ పరుగున ఇంట్లోకి వెళ్లింది. ఈ తతంగం అంతా పెద్దావిడ ఓ కంట కనిపెడుతూనే ఉంది నవ్వుకొంటూ.

* * *

ముగ్గురు మిత్రులం నేవీకి సెలక్టయ్యాము. ఆఫీసర్లు తల్లిదండ్రుల అనుమతి పత్రం తీసుకురమ్మన్నారు. నాయనమ్మ రెండురోజులుగా పచ్చి గంగైనా ముట్టడం లేదు. అందరితో గలగలా మాట్లాడే నాయనమ్మ దిగులుగా ఓ మూల చాప వేసుకుని పడుకుంది. రజియా కూడా సరిగ్గా మాట్లాడడం లేదు. పలకరిస్తే కన్నీళ్ళే సమాధానం దొరుకుతున్నాయి. ఆరోజు తెల్లవారు ఝామునే రజియా నన్ను క్రిందికి రమ్మని సైగ చేసింది. ఇద్దరం క్రింద భాగంలో ఓ మూల చేరాం. రజియా కన్నీళ్ళు రెప్పలు దాటకుండా గాద్గదికంగా "రవీ! నువ్వు ఆ మిలట్రీకి వెళ్ళిపోతే, నానీ ఇలా ఉపవాసాలు చేస్తూనే చనిపోతుంది. ఆమెకు నువ్వంటే పంచప్రాణాలు. నీచేతుల్లో ఆమె ప్రాణం పోవాలని, నిన్న నాతో ఏడుస్తూ చెప్పింది. నువ్వు వెళ్ళడంనాకు ఇష్టంలేదని" బావురుమంది. నాయనమ్మ ప్రేమ తలచుకుని కడుపు తరుక్కుపోయింది. నాపై వారిద్దరికున్న ప్రేమ చూసి నా మనస్సు చలించి, కన్నీరై కరిగింది. నేవీకి



## సంతోషం

'లగాన్' గ్రేసీసింగ్ తెలుగులో 'సంతోషం' చిత్రంలో నటిస్తోంది. అప్పుడే ప్లేటు ఫిరాయించేసింది. "బాలీవుడ్‌కీ టాలీవుడ్‌కీ సంబంధమేలేదు. టాలీవుడ్‌లో హీరో, ప్రొడ్యూసరు, డైరెక్టరు అంతా డీసెంట్‌గా వుంటారు. ట్రీట్‌మెంటు కూడా డీసెంట్‌గా వుంటుంది. మన గురించి మనం ఆలోచించుకోవలసిన పనిలేదు. అన్నీ వాళ్ళే సమకూరుస్తారు!" అంటోంది తెలివిగా గ్రేసీ.

*(ఇంకేం డైరీ నింపుకోవడమే తరువాయి.)*

వెళ్ళనని ఆమె కన్నీరు తుడుస్తూ చెప్పాను. ఆమె గట్టిగా ఓ ముద్దు పెట్టి పరుగు తీసింది. అనుకోని సంఘటనకు నిశ్చేష్టుడినయ్యాను.

ఉదయాన్నే నాయనమ్మను నిద్రలేపి నేవీ ట్రెనింగ్‌కి వెళ్ళడం లేదని చెప్పాను. ఆమెలో కొండంత బలం వచ్చింది. పనులన్నీ పూర్తి చేసుకొని, నన్ను వెంటరమ్మని తీసుకువెళ్ళి మంచి, మంచి బట్టలుకొని పెట్టింది ఆరోజు ఆమె సంతోషానికి హద్దులేవు. ఆమెకు నామీదున్న ప్రేమకు నేను జన్మజన్మలకు ఋణపడివుంటానని మనసులోనే అనుకున్నాను. సాయంత్రం మేడ మీద నాయనమ్మ ఒడిలో తలపెట్టిపడున్న నాతో "ఒరే రవీ! రజియా గురించి నీ అభిప్రాయం ఏవిట్రా?" అంది. ఎదురుచూడని ప్రశ్న సూటిగా గుండెలను తాకేప్పటికి, తట్టుకోలేక తడబడుతూ, "వూ రజియా! రజియాకేం చాలా మంచి అమ్మాయి, అయినా ఆ అమ్మాయి గురించి ఇప్పుడెందుకే" అన్నాను. నాయనమ్మ నా చెవి మెలిపెడుతూ "వెధవ! నా దగ్గరా నీ కుప్పిగంతులు! మీ ఇద్దరి సంగతి నాకు బాగా తెలుసు" అంది. దొరికిపోయిన దొంగలా "అబ్బా నొప్పిగా ఉంది వదలవే" అన్నాను. "రవీ! నా మాట విని ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోరా, నువ్వంటే పడిఛస్తుంది. నానీ! నా ప్రాణాలు నీ మనవడి చేతుల్లోనే పోవాలని ప్రతిరోజూ నాతో అంటోందిరా పిచ్చి పిల్ల" అంటున్న నాయనమ్మ నేత్రాలెందుకో చెమ్మగిల్లాయి.

ఆమాట విన్న నా మనస్సులో ఆనందంగానే ఉంది గానీ ఒక సమస్య లోలోపల నన్ను కలవరపరుస్తోంది. అదే నాయనమ్మతో "వాళ్ళు ముస్లింలు, మన హిందువులం ఎలా కుదురుతుందే" అన్నాను. ఆమె దీర్ఘంగా ఆలోచించి, "ఒరే రవీ! అన్నిటికి నేనున్నాను. మీ ఇద్దరి పెళ్ళి చేసి గానీ పైకి రానని యముడితోనైనా పోట్లాడుతాను, నువ్వు వెంటనే ఉద్యోగ ప్రయత్నంలో ఉండు. రవీ! మీ తాత ఏమనేవాడో తెలుసా? దేవాలయాన్ని, మసీదుని ఒక్క దెబ్బతో కూల్చి వేసినా పాపం లేదట గానీ ప్రేమించే రెండు హృదయాలను విడదీసినంత పాపం మరొకటి లేదట్రా?" ఆ మాటలు విని ఆనందంతో చప్పట్లు కొట్టి తాతయ్య చాలా గొప్పవాడు నాయనమ్మ" అన్నాను "అందుకే ఆయన జ్ఞాపకార్థం ఆపేరు నీకు పెట్టుకున్నాను" అన్నది.


రిజల్ట్స్ వచ్చాయి. ముగ్గురు మిత్రులం పాసయ్యాము. రాజు, రవీ, నేవీ ట్రెనింగ్‌కి వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రాజు ముందుగా వెళ్తుంటే సెండాఫ్ ఇచ్చాము. రహీం వాళ్ళ నాన్నగారికోసం ఎదురుచూస్తూ ఉన్నాడు. మా ఫోన్ రింగ్ అయింది. వైజాగ్ నుండి రహీంకి రికాల్ వచ్చింది. ఫోన్ మాట్లాడిన రహీం కళ్ళల్లో నీళ్ళు తిరిగి నీరసపడిపోయాడు. వైజాగ్ నుండి క్లీనర్ మాట్లాడాడట వాళ్ళ నాన్నగారికి పక్షవాతం వచ్చి ఒక కాలు చెయ్యి పని చెయ్యడం లేదని హాస్పిటల్‌లో ఉన్నారు. వెంటనే బయలుదేరి రమ్మని చెప్పాడట. రహీం వాళ్ళమ్మ ఇద్దరు హడావుడిగా బయలుదేరి వెళ్ళిపోయారు. ఆ రాత్రి ఏడుస్తున్న రజియాను భయపడవద్దని ఓదార్చాను. మూడు రోజులయినా ఎటువంటి జాడ, జవాబు లేదు. ఏ ఫోన్ వచ్చినా అక్కడినుండేనని అందరూ ఖంగారుపడుతున్నాం. నాయనమ్మ వాళ్ళిద్దర్నీ తీసుకుని వైజాగ్ రేపు ఉదయానే బయలుదేరి వెళ్ళమని నాతో చెప్పింది.

⁕ ⁕ ⁕

విధి ఆడించే వింత నాటకంలో క్రొత్త రంగం మొదలైంది. పాత్రల పని తీరు మారిపోతూవుంది. ఒక్కసారిగా సంపాదించే వ్యక్తి మూలపడడంతో, సంసార బాధ్యత రహీంపై పడింది. నేవీ ప్రయత్నం విరమించుకొని ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నాచేతనైన సాయం నేను చేస్తున్నాను. నాయనమ్మ శ్రద్ధంతా ఆకుటుంబం మీదే ఉంది. పరిస్థితి ఇలా మారి పోతుందని, కలలో కూడా ఊహించలేదు. రజియా కంటి చూపులే కాని మాటలు కరువయ్యాయి. నేనుతీవ్రంగా ఉద్యోగ ప్రయత్నం చేస్తూ బ్యాంక్ ఎగ్జామ్స్ వ్రాస్తున్నాను.

రహీం నాన్నగారికి నాటువైద్యం బాగా పనిచేసి మెల్లగా కోలుకొంటున్నారు. ఒకరోజు రజియా, నేను మాట్లాడుకోవడం చూసి కళ్ళెర్ర చేసుకున్నాడు. కానీ ఏమీ అనలేదని రజియా చెప్పింది. నాకు విజయవాడ బ్యాంక్‌లో ఇంటర్వ్యూ వచ్చింది. నేను సాయంత్రం తిరిగి వచ్చేప్పటికి, రహీం వాళ్ళ సామాన్లు సర్దుతున్నారు. ఈ విషయం ఎదురింట్లో బాతాఖానీ కొడుతున్న నాయనమ్మతో చెప్పాను. ఆమె పరుగున వచ్చి రజియా వాళ్ళమ్మతో - "ఏవిటి? ఎక్కడికి ప్రయాణం!" అని అడిగింది. "నానీ! మాఅత్తగారి వూరు వెళ్ళిపోదాం అన్నారు ఆయన. డాక్టర్లు లారీ నడిపించవద్దని చెప్పారట. పిల్లవాడు తెచ్చే ఆదాయం ఎంతవరకు సరిపోతుంది. అక్కడికి వెళ్ళి ఉన్న పొలం సాగు చేసుకుందామన్నారు. అందుకే వెళ్తున్నాం నానీ" అని బాధగా చెప్పింది. ఆ మాట విన్న నా గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి.

రహీం లారీ తీసుకువచ్చి సామాను సర్ది తండ్రిని ఫ్రంటు సీటులో కూర్చోపెట్టి వచ్చి నన్ను వాటేసుకుని ఏడుస్తుంటే రజియా నాయనమ్మ వళ్ళో తలపెట్టి ఏడుస్తోంది. రహీం దగ్గర అడ్రస్ తీసుకున్నాను. నా కళ్ళకు రజియా కళ్ళు తప్ప మరేమీ కనిపించడం లేదు. వాళ్ళు వెళ్ళిపోయారు. మహా యుద్ధం జరిగిన పిమ్మట స్మశాన వాటిక లావుంది వాతావరణం. ఎడతెగని ఆలోచనల్లో మునిగి తేలుతున్న నేను నాయనమ్మ పిలుపుతో ఈ లోకానికి వచ్చాను. "రవీ! ఆ పిచ్చిపిల్ల ఇదేదో నీకిమ్మని ఇచ్చి వెళ్ళిందని ఒక పొట్లం చేతిలో పెట్టి వెళ్ళింది. విప్పి చూశాను. ఉర్దూలో వ్రాసిన లెటర్‌లో ఒక 'వెండి గొలుసు" ఉంది. రజ్యా తన



## పొరపాటే

"ప్రేమదేశం చిత్రంతో నాకు వచ్చినంత క్రేజ్ బహుశా ఏ చిత్రంలోనూ మరే హీరోకి వచ్చుండదేమో! ఆ చిత్రం తర్వాత సినిమాలు పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. ఆ సమయంలోనే నా కెరీర్‌ని జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవలసింది. పొరపాటు చేశాను. కష్టపడి నటించి పేరు తెచ్చుకోవడం ఎంత ముఖ్యమో వచ్చిన పేరుని ప్రమోట్ చేసుకోవడమూ అంతే ముఖ్యం అని లేటుగా తెలిసింది" అంటున్నాడు అబ్బాస్. *(చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమంటే ఇదే!)*

క్షేమంగా ఉండాలని గొలుసును ముద్దు పెట్టుకొని ఏదో తెలియని లెటర్ తీసుకుని వెంటనే మస్తాన్ దగ్గర పరుగుతీశాను. మస్తాన్ లెటర్ చదవడం మొదలుపెట్టాడు.

ప్రియమైన రవికి, నేను దూరమైపోతున్నానని బాధపడకు. మన శరీరాలు దూరం కానీ మన మనసులు ఎప్పుడూ కలిసే ఉంటాయి. నేను కళ్ళు మూసినా తెరచినా నువ్వే కనిపిస్తావు. అలాగే నేను నీకు కూడా. నీ ప్రేమలోని మధురక్షణాలు నెమరు వేసుకొంటూ కాలం గడుపుతాను. మా అడ్రస్ అన్నయ్య నీకు ఇచ్చాడు కదూ. వీలైనప్పుడు వస్తూ ఉండు. అంత దూరం వెళ్ళడం మాకెవ్వరికీ ఇష్టం లేదు. నాన్నగారి మాట కాదనలేక వెళ్తున్నాము. మన సంగతి అందరికి తెలిసింది, కానీ ఎవ్వరు ఆ విషయం మాట్లాడలేదు. నువ్వు త్వరగా ఉద్యోగంలో చేరి మీ వాళ్ళను మా దగ్గరకు పంపించు. మన పెళ్ళి విషయం మాట్లాడతారు.

నా తలపులో, శ్వాసలో, గుండెల్లో నువ్వే నిండివుంటావు. ఈ ఉత్తరం చదివి నీకు తెలుగులో అర్థం చెబుతున్న అన్నయ్యగారికి, మా ఇద్దరికి పెళ్ళి అయిన తరువాత కనిపించే ఈ చెల్లి వేయి సలాములు. మరి శెలవ్" మస్తాన్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "అరే రవీ భయ్యా! ఈ బెహన్‌ని ఒక్కసారి చూడాలని ఉంది. నా జీవితంలో ఇలాంటి ప్రేమను కనీ, వినీ ఎరుగలేదు భాయ్" అన్నాడు. దీర్ఘంగా నిట్టూర్చి త్వరలోనే నీ కోరిక నెరవేరుతుందని చెప్పి ఆమె ఇచ్చిన వెండి గొలుసు చూపించాను. ఆ గొలుసులోని లాకెట్ మీద ఉర్దూలో రవీ, రజియా అన్న పేరు ఉందని మస్తాన్ చెబితే చూసి ఆశ్చర్యం ఆనందం కలిగాయి.

కాలచక్రం రైలు చక్రాల కంటే వేగంగా పరుగులు తీస్తోంది. విజయవాడ కెనరా బ్యాంక్‌లో ఉద్యోగం దొరికింది. ఒక వారం రోజులుగా వెళ్ళి వస్తున్నాను. ఉద్యోగం వచ్చిన విషయం రహీంకి లెటర్ వ్రాశాను రజియాకు తప్పక చెబుతాడని. నాయనమ్మకి పట్టపగ్గాలు లేవు. అమ్మా నాన్నలతో వారం రోజులు మాట్లాడి వీరోచితంగా పోట్లాడి రజియాతో నా పెళ్ళికి వారిని ఒప్పించింది. నా దగ్గర అడ్రస్ తీసుకుని అమ్మా నాన్న రజియా వాళ్ళుంటున్న వూరికి వివాహ విషయం మాట్లాడడానికి వెళ్ళారు. మస్తాన్‌కి ఈ విషయం చెప్పాను. చాలా సంతోషించాడు. ఆ అమ్మాయి రహీం చెల్లెలని నాకెప్పుడో తెలుసని మస్తాన్ నాతో అనడంతో నాకు ఆశ్చర్యం కలిగింది. ఎలా తెలుసుకున్నాడా అని దీర్ఘంగా ఆలోచిస్తూ ఉంటే మస్తాన్ నవ్వుతూ "అరె రవీ భాయ్! ఇత్‌నా సోచోమత్! హమారా దోస్త్ రహీం నాకు చెప్పాడు. రవీ! మా చెల్లెలు రజియా పై మనసు పడ్డాడు. దేవుడి దయవల్ల వాళ్ళిద్దరూ ఒక్కటైతే, మేమిద్దరం బంధువులమైపోతాము. చూద్దాం అల్లా ఎలా నిర్ణయిస్తాడో " అన్నాడు. అది కూడా వారు వూరు వెళ్ళేముందే. రహీం ఔన్నత్యానికి మనసులోనే అభినందించాను. రెండు రోజుల తరువాత అమ్మా నాన్న వచ్చారు.

రహీం నాన్నగారికి పూర్తిగా తగ్గిపోయిందట. రజియాకు వాళ్ళ మేనమామతో వివాహం నిశ్చయించారని, రజియానాన్న, వారిని అసహ్యంగా మాట్లాడి అవమానించి పంపారని, నాయనమ్మతో వాళ్ళు చెబుతూవుంటే విని తల్లడిల్లిపోయాను. లోకమంతా ఒక్కసారి చీకటైనట్లుగా ఉంది. మనసులో విపరీతమైన బాధ మొదలైంది. "ఆ అమ్మాయి గొంతు నిలువునా కోశారన్నమాట" అని నాయనమ్మ అన్న మాట విని నాలో దుఃఖం కట్టలు తెంచుకు ప్రవహించింది. "అసలు ఆయన ఈ ఊరి నుండి మకాం మార్చింది మన రవీ, ఆ అమ్మాయి మాట్లాడుకోవడం వల్లనేనట" అని అమ్మ అంటే, "ఎవ్వరూ చెప్పినా వినకుండా, అందర్నీ తిట్టి ఈ పెళ్ళిని నిశ్చయించాడట. వచ్చే శుక్రవారమే పెళ్ళి" అని నాన్నగారు అన్నారు. నాకు బ్యాంక్‌కి వెళ్ళ బుద్ధి కాలేదు. మస్తాన్‌కి ఈ విషయం చెప్పి బాధపడ్డాను.

* * *

అమ్మా నాన్నలతో దయచేసి నా పెళ్ళి విషయం నేను చెప్పేవరకు ఎటువంటి ప్రయత్నం చేయవద్దని ఖరాఖండిగా చెప్పాను. రజియాను మరచిపోదామని విశ్వ ప్రయత్నం చేసినా నా వల్ల కావడంలేదు. చూస్తూ ఉండగానే తొమ్మిది నెలలు గడచిపోయాయి. నాయనమ్మ కూడా ఎప్పుడూ పరధ్యానంగా ఉంటోంది. గుడికి వెళ్ళడం కూడా మానివేసింది. అనుకోకుండా ఒకరోజు రహీం దగ్గర్నుండి టెలిగ్రాం వచ్చింది. అందర్నీ వెంటనే బయలుదేరి రమ్మని. విషయమేమిటో నాకు అర్థం కాలేదు. మస్తాన్‌ని తీసుకుని అందరం ఆ ఊరు వెళ్ళాం. మేము వెళ్ళిన కొన్ని క్షణాల ముందే రజియా తొలికాన్పు ప్రసవించలేక చనిపోయింది. ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. నాయనమ్మ మైకం వచ్చి పడిపోయింది. నాకంతా అయోమయంగా ఉంది. అమ్మ నన్ను ఓదారుస్తూ ఉంది. నాకు చనిపోవాలనిపించింది. అంత్యక్రియలు పూర్తయ్యాయి. రహీం నాన్నగారెందుకో మమ్మల్ని చూసి తలదించుకుని ముఖం చాటేశాడు. వాళ్ళమ్మ, చెల్లెలు ముంతాజ్ గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు.

అందరూ స్నానాలు చేస్తుండగా రహీం నన్ను పొలంలోని చెట్టు క్రిందకు తీసుకెళ్ళి భోరున ఏడుస్తూ "నన్ను క్షమించరా రవీ! నా చెల్లెల్ని నీకిచ్చి పెళ్ళి చేయాలని నా శాయశక్తులా ప్రయత్నించాను. మా నాన్న మమ్మల్నందర్నీ శాసించాడు. చేతురాలా ఆయనే నా చెల్లి ప్రాణం తీశాడు" రహీం చెబుతూనే ఉన్నాడు. నా కన్నుల్లో అశ్రువులు ఏకాధాటిగా స్రవిస్తూనే ఉన్నాయి. ఇంతలో మస్తాన్ వచ్చి రహీంతో అసలేం జరిగిందని నిలదీశాడు. పెళ్ళయిన దగ్గర్నుండి సరిగా భోంచేసేది కాదట, ఎప్పుడు విచారంగా ఉండేదని, చిక్కి శల్యమైపోయిందని, బలానికి ఎన్నో మందులు వాడినా ప్రయోజనం శూన్యం. ఆమెకు మనోవ్యాధి అని డాక్టర్లు చెప్పారట. మరి కాస్సేపట్లో చనిపోతుందనగా రవీ వాళ్ళను పిలుస్తానని, ప్రమాణం చేయించుకుని కన్ను మూసింది నా చెల్లెలు అని బావురుమన్నాడు.

సాయంత్రం అన్ని కార్యక్రమాలు పూర్తయ్యి మేం ప్రయాణమవుతూవుండగా వాళ్ళ నాన్న నాతో "నన్ను క్షమించు బాబు! కులకట్టుబాట్లకు మూర్ఖంగా తలవంచి, మిమ్మల్ని విడదీసి నా బిడ్డను చంపుకున్నాను" అన్నాడు. "ఇప్పుడు బాధపడి ఏం ప్రయోజనం" అని చరచరా బయటికి వెళ్ళాను. నాయనమ్మ మంచాన పడింది. శెలవుపెట్టి ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటున్నాను. ఒకరోజు రాత్రి ఆమె కూడ నన్ను మోసం చేసి ఈ లోకాన్నుండి శెలవు తీసుకుంది. ఎవ్వరినైతే నా జీవితంలో విపరీతంగా ప్రేమించి, అభిమానించానో వారిద్దరూ నాకు దూరమైపోవడంతో, మనసులో వైరాగ్యం పూర్తిగా చోటు చేసుకుంది. రజియా వ్రాసిన ఉత్తరాలు బైండింగ్ చేయించి ఆమె ఇచ్చిన "వెండి గొలుసు" చూసుకొంటూ జీవచ్ఛవంలా బ్రతుకు సాగిస్తున్నాను. నా అంతిమయాత్ర బ్రహ్మచారిగానే ముగించాలని గట్టిగా నిర్ణయం తీసుకున్నాను. ❋

